క్లుప్తంగా

టీపీసీసీ అధ్యక్షుడికి స్వాగతం


టీపీసీసీ అధ్యక్షుడిని సత్కరిస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి: రఘునాథపాలెంలో సోమవారం జరిగిన గౌడ కమ్యూనిటీ భవన శంకుస్థాపనకు హాజరయ్యేందుకు వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ మార్గమధ్యలో కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా చేరుకోగా.. జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం వచ్చి వారిని సన్మానించారు. ఆతర్వాత అంతా కలిసి రఘునాథపాలెం బయలుదేరారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు తెచ్చుకోండి


శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఉద్యోగులు

ఖమ్మంమయూరిసెంటర్: బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు తెచ్చుకోవాలని టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఉద్యోగ జేఏసీ జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. టీహెచ్‌డబ్ల్యూవో ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో కొత్తగా విధుల్లో చేరిన 27 మంది వసతిగృహ సంక్షేమ అధికారులు ఏలూరి శ్రీనివాసరావును కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ... పేద విద్యార్థులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. విద్యార్థులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉద్యోగాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, కోశాధికారి కే.తిరుపతిరావు, ఎస్.విజయ, జి.కరుణాకర్, బాలాజీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు విరాళం


గోశాలలో దాతలు

ఖమ్మం అర్బన్: నగరంలోని శ్రీ కృష్ణ గోశాలకు రాంపూడి నాగేశ్వరరావు, లలిత కుమారి దంపతులు అమ్మాభగవాన్ కల్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం రూ.12,116 విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. గతంలోనూ విరాళం అందించడంతో నిర్వాహకులు వారి సేవా భావానికి కృతజ్ఞతలు తెలిపారు. గోరక్షణ, గోసేవలో భాగస్వాములవుతున్న దాతల ఉదారత ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు.

నో.. డీఎస్‌ఆర్..

20 రోజులుగా పారిశుద్ధ్య నివేదికకు దూరం

- పనిఒత్తిడి పెరుగుతోందంటున్న కార్యదర్శులు
- చేయాల్సిందేనని అధికార యంత్రాంగం


వాటర్ గేట్ వాల్ వద్ద..



కోనాయిగూడెంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు

నేలకొండపల్లి: పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ రిపోర్టు ఎప్పటికప్పుడు డీఎస్‌ఆర్ (డైలీ శానిటేషన్ రిపోర్ట్) యాప్‌లో నివేదించాలన్న ప్రభుత్వ నూతన మార్గదర్శకాలను పంచాయతీ కార్యదర్శులు పక్కన పెట్టారు. ఆన్‌లైన్ ద్వారా రిపోర్ట్‌లను అందజేయాలని సూచించటంతో తమకు భారంగా మారుతుందని పేర్కొంటున్నారు. గత 20 రోజులుగా ఆన్‌లైన్ నివేదిక యాప్‌లో నమోదు చేయటం లేదు. జిల్లాలోని 589 గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు అంతా డీఎస్‌ఆర్‌పై పెదవిరుస్తున్నారు. ఇప్పటికే పంచాయతీలకు పాలకులు లేక, నిధులు విడుదల కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి పంచాయతీలలో చిన్నపాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గత నెలలో డీఎస్‌ఆర్ యాప్ లో పారిశుద్ధ్య నివేదికను రోజు వారీగా నమోదు చేయాలని కొత్త మార్గదర్శకాలు విడుదలయ్యాయి. ఇప్పటికే ప్రభుత్వం పథకాలకు సంబంధించి నిత్యం ప్రజల్లో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమకు ఈ రిపోర్ట్ వలన తలనొప్పిగా మారిందని హాజరు నమోదును 20 రోజుల నుంచి నిరాకరించారు. సెలవులు లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు పంచాయతీల్లో పని చేస్తే యాప్ పేరుతో తమకు మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎట్టి పరిస్థితిలో చేసేది లేదని..

పాలకవర్గాలు లేక, నిధులు లేక పంచాయతీల అభివృద్ధి కోసం అందినకాడికల్లా అప్పులు చేసి నెట్టుకొస్తున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి కష్టాలను ప్రభుత్వం గుర్తించటం లేదని వాపోతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పంచాయతీలలో ఉండాలంటే సాధ్యం కాదని యాప్‌ల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎంత పని చేసినా కార్యదర్శుల పనికి తగిన గుర్తింపు లభించటం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితిలో చేసేది లేదని భీష్మించుకున్నారు. జిల్లా అధికారులు చర్చించినప్పటికీ చేసేది లేదని తెల్చి చెప్పినట్లు తెలుస్తుంది.

డీఎస్‌ఆర్ యాప్‌లో నమోదు ఇలా..

పంచాయతీ పరిధిలో రోజు ఎన్ని గృహాల నుంచి చెత్త సేకరిస్తున్నారో యాప్‌లో నమోదు చేయాలి. తడి, పొడి చెత్త మొత్తం ఇళ్ల నుంచి రోజులో ఎన్ని కిలోలు సేకరించారో పూర్తి వివరాలు నమోదు చేయాలి. డంపింగ్‌యార్డ్, పల్లె ప్రకృతి వనం, శ్మశానవాటిక వంటి ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు చెత్త సేకరణలో తిరగమనటంతో రోజు వారీ పనులు పడకేస్తాయని కార్యదర్శులు వాపోతున్నారు. మారుమూల గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యతో సమయం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఓటరు జాబితా సర్వే, ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, ఆర్ డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాల కారణంగా దాదాపు 10 యాప్‌లలో వివరాలు నమోదు చేయాల్సిన పరిస్థితి ఉంది. మరో యాప్‌తో ఇంకా కష్టాలు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతావన్నీ చేస్తున్నారు

డీఎస్‌ఆర్ యాప్ నమోదు తప్ప అన్ని పనులు చేస్తున్నారు. ప్రతీ పంచాయతీ కార్యదర్శి హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. డీఎస్‌ఆర్ యాప్ విషయం రాష్ట్ర స్థాయిలో సమస్య ఉంది. జిల్లాలో మాత్రం కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వర్తిస్తున్నారు.

– ఆశాలత, జిల్లా పంచాయతీ అధికారి

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- కేఎంసీ గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ


వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, వారి సమస్యలను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు. సోమవారం కేఎంసీలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులను అందుకుని పరిశీలించి, సంబంధిత అధికారులకు అందజేశారు.

ఫిర్యాదులు ఇలా..

స్థానిక సరితా క్లీనిక్ సెంటర్‌లో గుట్టపై అత్యంత ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పార్టీ డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ మాట్లాడుతూ... గుట్టపై దశాబ్దాలుగా వందల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారికి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నా వాటిని మార్పించడంలో అలసత్వం వహించారన్నారు. ప్రకాష్‌నగర్ ప్రాంతానికి చెందిన కృష్ణమూర్తి తన ఇంటి పన్నులో పేరు తప్పుగా ఉందని, సరిచేయాలన్నారు. రావర్తినగర్ – 2 లో నివాసం ఉంటున్న ఏ.సత్యనారాయణ తాను నల్లా కనెక్షన్‌కు సంబంధించి పంపు పన్ను చెల్లిస్తున్నా పెండింగ్ చూపిస్తున్నారని, పరిశీలించాలని విన్నవించారు. బుర్హాన్‌పురంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న శ్రీనివాసచారి తాము పనికి వెళ్లిన సమయంలో ఇందిరమ్మ ఇంటి సర్వే చేశారని, తమకు ఈ పథకంలో లబ్ధి చేకూర్చాలని కోరారు.

వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపల్ పరిధిలో వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. పెదతండాలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... వందరోజుల ప్రణాళికలో భాగంగా వీధి వ్యాపారులు అభివృద్ధికి టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు, కమిటీలో వెండింగ్ జోన్స్‌ను గుర్తించడం, అంగీకరించడం జరిగిందన్నారు. వీధి వ్యాపారులకు 2014లో చట్టం రూపొందించబడిందని, దీని ప్రకారం వీధి వ్యాపారుల గుర్తింపు సర్వే, ఐడీ కార్డు సర్టిఫికెట్లు, రుణాల మంజూరు హెల్త్ క్యాంపులు, వెండింగ్ ఏరియాలను గుర్తించడం, మార్కెట్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. 12 నుండి 30 అడుగుల రోడ్లలో రవాణా ఉన్నట్లయితే అది తప్పనిసరిగా రెడ్ జోన్స్, 30 నుండి 60 అడుగుల వరకు సమయానుకూలమైన వ్యాపార జోన్‌గా, 60 నుండి 100 ఆపైన ఉన్న గ్రీన్ జోన్స్‌గా గుర్తించినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో భూ సమస్యల పరిష్కారం


కామేపల్లి: దరఖాస్తులు స్వీకరిస్తున్న గోపాల్‌రెడ్డి

కామేపల్లి: రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పథకానికి శ్రీకారం చుట్టిందని వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాన్నేకల్ జీపీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్ని మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో అర్హులైన రైతులందరికీ పట్టా పాసు పుస్తకాలు అందించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ముచ్చర్ల శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించి ఇళ్ల పంపిణీ ప్రక్రియ వేగవంతమయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, మండల యువజన మండలాధ్యక్షుడు దొడ్డ వేణు, బోడా రాజేశ్‌నాయక్, వల్లభనేని అశోక్, మాలోత్ ప్రేమ్‌కుమార్, దేవండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు, రాజారం గ్రామాల్లో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పిండిప్రోలులో 92, రాజారం గ్రామంలో 44 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ విల్సన్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, ఆర్‌ఐలు వీరయ్య, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలి

తిరుమలాయపాలెం: వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చి ఆదుకుంటానని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న ఇప్పటికే అమలుకు నోచుకోవడం లేదని, వెంటనే ఆత్మీయ భరోసా ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) పాలేరు డివిజన్ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో సిలార్ సాహెబ్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలను గుర్తించి కూలి చేసే వారికి ప్రత్యేకంగా ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. సంఘం అధ్యక్షుడు బానోత్ శంకర్, పోలేపొంగు ఉప్పలయ్య, సీతారాములు, పోతుగంటి సతీష్ పాల్గొన్నారు.

నేడు రాజ్యాధికార సదస్సు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ఎంబీగార్డెన్స్‌లో మంగళవారం జరిగే బీసీ రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్ పాల్వంచ రామారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో పసుపులేటి నాసరయ్య, పెళ్లూరి విజయ్‌కుమార్, లింగనబోయిన లక్ష్మణ్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, టీవీ రాజు, రాంబాబు పాల్గొన్నారు.

మనిషిని మార్చేది సాహిత్యం..

ఖమ్మం సహకారనగర్: మనిషిని మహోన్నత మానవీయుడిగా మార్చేది సాహిత్య అధ్యయనమేనని కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగ సీనియర్ ప్రొఫెసర్, ప్రముఖ సాహిత్య విమర్శకులు డా.బి.తిరుపతిరావు అన్నారు. నగరంలోని ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ కళాశాల తెలుగు, ఇంగ్లీష్, ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం 'తెలుగు సాహిత్యంపై ఆంగ్ల సాహిత్య ప్రభావం' అనే అంశంపై విస్తృతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగరికత అభివృద్ధికి స్థానిక భాషా సాహిత్య సంస్కృతులు ఆసరాగా నిలిచాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.బానోత్‌రెడ్డి, వివిధ విభాగాల బాధ్యులు సునంద, ఏ.నర్సమ్మ, రాంబాబు, డా.సీతారాం, డా.జె.అనురాధ,కోటమ్మ, కిరణ్‌లు పాల్గొన్నారు.

ఎగ్జామినేషన్ కంట్రోలర్ తీరు సరికాదు

ఖమ్మం మామిళ్లగూడెం: పరీక్ష ఫీజుల రిసిప్ట్ ఇవ్వడానికి వచ్చిన విద్యార్థులపై ఎగ్జామినేషన్ కంట్రోలర్ రామ సత్యావతి అసభ్యకరమైన మాటలు సరికాదని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్సార్అండ్‌బీజీఎన్‌ఆర్ కాలేజ్ అధ్యక్షుడు వినయ్, ప్రధాన కార్యదర్శి సందీప్, ఉపాధ్యక్షుడు నజీర్ అన్నారు. విద్యార్థులకు కించపరిచిన ఆమెను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆమె చాంబర్ ఎదుట ఆందోళన చేపట్టారు. పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పృథ్వీ, నాయకులు సాదిక్, అన్వేష్, షరీఫ్, కార్తీక్, వరుణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేసిన దయాకర్‌రెడ్డి

తిరుమలాయపాలెం: మండల పరిధిలోని పిండిప్రోలు పాపాయిగూడెం ఎదుల్లచెరువు, తెట్టెలపాడు, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు, బీరోలు, జూపెడ మేడిదపల్లి, కాకరవాయి గ్రామాల్లో ఇటీవల చనిపోయిన మృతుల కుటుంబాలకు పీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ. 10 వేల ఆర్థికసాయాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి డైరెక్టర్ జడల నగేష్, నాయకులు ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్, గొల్ల లింగయ్య, సిరిగద్దే ఉపేందర్, సుధాకర్‌రెడ్డి, మిర్యాల విక్రంరెడ్డి, గుగ్గిళ్ల అంబేద్కర్, షేక్ సైపుద్దీన్, సోమనబోయిన మహేష్, తిమ్మిడి వెంకట్, చామకూరి శ్రీనివాస్, రావూరి యాకూబ్‌రావు, షేక్ సలీం, జానీ, పుసులూరి సురేష్, గూడూరు ఉపేందర్ పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం


వీల్‌చైర్లు అందజేస్తున్న నాగేశ్వరరావు

ఖమ్మం సహకారనగర్: దివ్యాంగుల కోసం చేతన ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరంలోని చేతన ఫౌండేషన్ కార్యాలయంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ట్రై సైకిళ్లు, వీల్ చైర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల ఆత్మవిశ్వాసం పెంచేందుకు, వారిని స్వావలంబంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ వెనిగళ్ల అనిల్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు పసుమర్తి రంగారావు, దొడ్డ సీతారామయ్య, చంద్రకాని నవీన్, మాదినేని నరసింహారావు, షేక్ రషీద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వర్లు, న్యాయవాది వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్ల డిమాండ్లు పరిష్కరించాలి

ఖమ్మం సహకారనగర్: ప్రైవేట్ టీచర్ల న్యాయమైన డిమాండ్లను యజమాన్యాలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనేక స్కూల్స్‌లో టీచర్లకు పీఎఫ్, ఈఎస్ఐ కట్టటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చౌహాన్, శ్రీనివాస్, డేవిడ్, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు పెద్దపీట..


మాట్లాడుతున్న హనుమంతరావు

ఖమ్మం మామిళ్లగూడెం: ముదిరాజ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలంగాణా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల వెంకటనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..మంత్రి మండలిలో ముదిరాజ్‌కు స్థానం కల్పించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజ్ కులాన్ని బీసీ ఏలోకి మారిస్తే ముదిరాజ్ జాతి ఎప్పటికీ వారి వెన్నంటే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివాకిటి శ్రీహరికి అభినందనలు తెలిపారు.

మాదిగల పెద్దన్నలా సీఎం


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఖమ్మంవన్‌టౌన్: కేబినెట్ విస్తరణలో మాదిగలకు పెద్దపీట వేసి సీఎం రేవంత్‌రెడ్డి మాదిగల పెద్దన్న అయ్యారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ చంద్రశేఖర్ అన్నారు. మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సోమవారం నగరంలోని జెడ్పీ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కొరిపెల్లి శ్రీనివాస్, వేల్పుల మురళి, విజయ్, క్రాంతి, రాకేష్, మహేష్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వీఆర్‌ఏకు గాయాలు

నేలకొండపల్లి: విధి నిర్వహణ కోసం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వీఆర్‌ఏ ప్రమాదవశాత్తు టిప్పర్ కిందకు దూసుకెళ్లగా గాయాలయ్యాయి. మండలంలోని బైరవునిపల్లికి వీఆర్‌ఏ పర్వత రాముడు సోమవారం తహసీల్‌లో విధి నిర్వహణకు బయలుదేరాడు. స్థానిక పవర్ ప్లాంట్ సమీపాన మూలమలుపు వద్ద ఓ టిప్పర్ రివర్స్ తీసుకుంటుండగా పర్వతారాముడి వాహనం ప్రమాదవశాత్తు దాని కిందకు దూసుకెళ్లింది. స్థానికులు కేకలు వేయడంతో టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని ఆపేయగా, అప్పటికే గాయాలైన వీఆర్‌ఏను ఆస్పత్రికి తరలించారు.

లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

కూసుమంచి: కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్, చట్టాలను రద్దు చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలో నిర్వహించిన మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం కార్మికులపై నియంత ధోరణిని అవలంభిస్తుందని, వారి హక్కులను కాలరాస్తుందన్నారు. జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గోపె రవి, కనకం గోపాల్, బాణోత్ లింగా, నలగాటి నరేష్, కొండ నాగేశ్వర రావు, కందుకూరి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు భరోసా


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: దివ్యాంగులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య అన్నారు. 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు పరికరాలను అందించేందుకు తీసుకున్న నిర్ణయంపై హర్షం ప్రకటిస్తూ సోమవారం తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు, గండు జానయ్య, భాస్కర్‌రావు, కొరివి వీరన్న, బాలయ్య, పుల్లయ్య, రమణచారీ, బ్రహ్మం, తిరపమ్మ పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి

నేలకొండపల్లి: మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్నకాలంలో మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కార్యచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఏఓ యం.రాధ, పాలకవర్గ సభ్యులు, అధికారులు ఉన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

నేలకొండపల్లి: మండలంలోని కోరట్లగూడెంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెట్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సుబ్బయ్య, మార్తి కోటి, జ్యోతి, లీలావతి, శ్రీనివాస్, సమీనా, సైదా, లాల్‌పాషా, దామోదర్, రవితేజ, రాము ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	భైరవం
వినోద	థగ్‌లైఫ్, హౌస్‌ఫుల్ 5 (హిందీ)
సాయిరాం	శ్రీశ్రీశ్రీ రాజావారు
ఆదిత్య	కరాటే కిడ్స్: లెజెండ్స్, గ్యాంబ్లర్స్
శ్రీనివాస	థగ్‌లైఫ్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	4
వంకాయ	30		20
బెండకాయ	20	పాలకూర	4
పచ్చిమిర్చి	38		20
కాకర	58	చుక్కకూర	3
బీర	36		20
దొండ	26	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	86	గోంగూర	4
గోరుచిక్కుడు	56		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	50		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	70		20
బీట్‌రూట్	30	-ఖమ్మం వ్యవసాయం	

పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి


తిరుమలాయపాలెం: బలరాంతండాలో..



కూసుమంచి: నాయకన్‌గూడెంలో..

కూసుమంచి: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారికి బంగారు భవిష్యత్‌ను ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతలను వివరించారు.

తిరుమలాయపాలెం: మండలంలోని బాలాజీనగర్ తండా పరిధిలోని గిరిజన తండాల్లో తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి విద్యార్థుల భవిష్యత్‌ను, ఆర్థిక భవిష్యత్‌ను గందరగోళం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్, గోపమ్మ, రఘుబాబు, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

వృథాగా మిషన్ భగీరథ నీరు


బల్లేపల్లిలో..


బాలప్పేటలో..

నగరంలోని 3వ డివిజన్‌లో మిషన్ భగీరథ నీరు లీకై వృథాగా పోతోంది. డివిజన్ పరిధిలోని బల్లేపల్లి, బాలప్పేట ప్రాంతాల్లో నీరు లీకవుతోంది. గృహాలకు అందాల్సిన నీరు పోతున్నా మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోవడం లేదు. – స్టాఫ్ ఫొటోగ్రాఫర్